**Eenadu, Bangalore – 28.7.11**

# టీసీఎస్ క్విజ్ విజేతలకు ట్రోఫీ

బెంగళూరు, జులై 27 (న్యూస్‌టుడే): విద్యార్థుల కోసం టీసీఎస్ సంస్థ అక్కడి చౌడయ్య మెమోరియల్ హాల్‌లో బుధవారం నిర్వహించిన క్విజ్ పోటీల్లో సెయింట్ పాల్స్ పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిల్చారు. విజేతలుగా నిల్చిన అరుణ్ ప్రకాశ్, ప్రతీక్‌లకు మాజీ క్రికెటర్ జవగళ్ శ్రీనాథ్ ట్రోఫీ, నగదు పురస్కారాలను అందజేశారు. ఫ్రాంక్ ఆంథోనీ పాఠశాల విద్యార్థులు వైదేవ్, ప్రణవ్ రెండవ స్థానంలో నిల్చారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించే పోటీల విజేతలకు డిసెంబరులో ఫైనల్స్ నిర్వహిస్తామని సంస్థ ఉపాధ్యక్షుడు నాగరాజ్ తెలిపారు. క్విజ్ మాస్టర్‌గా గిరి బాలసుబ్రహ్మణ్యం వ్యవహరించారు. పోటీదారులకు మొదట 20 ప్రశ్నలు ఇచ్చారు. వాటిలో సంతృప్తికరంగా రాణించి ఫైనల్స్‌కు వచ్చిన ఆరు జట్లకు ఐదు రౌండ్లలో పోటీ నిర్వహించారు.



విజేతలకు ట్రోఫీ అందజేస్తోన్న మాజీ క్రికెటర్ జవగళ్ శ్రీనాథ్